18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 12 సెప్టెంబర్ 2024 | పేజీలు 10

## సిలికా మైనింగ్‌పై సత్వర చర్యలు తీసుకోండి



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డివిజన్ పరిధిలో మైనింగ్ డీలర్ షిప్‌లను అనుమతి ఇవ్వాలని మైన్స్ డీలర్లు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో గనులశాఖ మంత్రికి వినతి పత్రం అందచేశారు. బుధవారం విజయవాడలో రాష్ట్ర మైనింగ్ శాఖా మాత్యులు కొల్లు రవీంద్రను కలసిన మైన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు అవి నిలుపదల చేయడం వలన డీలర్లు, కూలీలు, పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలియచేశారు. నియోజకవర్గంలో నిలుపదల చేసి ఉన్న మైన్ డీలర్‌షిప్‌లను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డీలర్లు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అక్రమంగా గ్రావెల్ దందా.... పట్టించుకునే నాథుడెవరు?

మట్టి మాఫియా ఆగడాలను ఆపేదెవరు...? పట్టపగలే ట్రిప్పర్‌లతో అక్రమ రవాణా

సీఎన్ పేటలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

ప్రకృతి సంపదను కొల్లకొడుతున్న మట్టి మాఫియా గ్యాంగ్

ఎర్ర బంగారం తరలిస్తు కోట్లు కూడబెడుతున్న వైనం

చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నప్పనాయుడుపేట ప్రాంతంలోని అబాక వారి కండ్రిగ చెరువులో నుండి కొంతమంది అక్రమార్కులకు బెదురులేదు. దెబ్బకు తిరుగులేదు అన్న చందంగా అక్రమ గ్రావెల్ తోలకాలు చేస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు.గత రెండు రోజులుగా సీ.ఎన్.పేట ప్రాంతంలో అక్రమార్కులు పట్టపగలు అందరరూ చూస్తుండగానే గ్రావెల్‌ను తోడేస్తున్నారని చుట్టూ స్థానికులు వాపోతున్నారు. అధికారుల అనుమతులతో పనిలేదనే విధంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులు అక్రమంగా గ్రావెల్‌ను అందినకాడికి దోచుకుంటూ కొన్ని లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. మండలంలోని చెన్నప్ప నాయుడుపేట గ్రామంలోని అబాకవారి కండ్రిగ చెరువు సర్వేనెంబర్ 140లో గ్రావెల్ మాఫియా దందా జోరుగా సాగుతున్నది. సంబంధిత అధికారుల చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెళ్లకూరు మండలంలో

మిగతా 2లో



# డ్యూటీకి డుమ్మా

ప్రైవేటు దారి పడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు





కాసుల కోసం కక్కుర్తి

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వారి పాలిట వరం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాలో పనిచేసే వెంకట్రావు నాగేశ్వరరావు ఇద్దరు టీచర్లు. వృత్తి రీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు కాగా తమ ఉపాధ్యాయ వృత్తిని వదిలి యదేచ్ఛగా తిరుపతికి మకాం మార్చారు. ఆన్లైన్‌క్లాస్‌ల పేరిట కాసులకు కక్కుర్తి పడి ఏకంగా ప్రభుత్వ జీతం తీసుకుంటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో యథేచ్ఛగా ఆన్లైన్లో విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయడంతో వీరికి పండగ మొదలైంది. తమ ప్రభుత్వ విధులను మరిచి పూర్తిగా ప్రైవేటుపరంగా విధులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ఇతర శాఖలలో పనిచేయడం ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం చట్టరీత్యా పూర్తిగా నేరం. అధికారులకు అందుతున్న ఆమ్యాన్యా లతో వారు సంతృప్తిగా ఉన్నారు. దీంతో ఇక్కడి ఉపాధ్యాయులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యవహారం కొనసాగుతోంది.

**విధులు నెల్లూరు జిల్లాలో ఉండేది తిరుపతిలో....** అదేమో నండి తిరుపతిలో ఉండేది ఆ వెంకటేశ్వర స్వామి కథ అనే డౌటు రావచ్చు కానీ ఇక్కడ వెంకట్రావు నాగేశ్వరరావు అనే ఇద్దరు ఉపాధ్యాయులు ఏకంగా తమ కేర్ ఆఫ్

మిగతా 2లో

## ఓటర్ వెరిఫికేషన్ సర్వే పక్కాగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బిఎల్‌ఓలు ఎస్ఎస్ఆర్-2025 తయారీ నేపథ్యంలో ఇంటింటికి తిరిగి సర్వేను పక్కాగా నిర్వహించి లోపాలు లేని, పారదర్శకమైన ఫోటో ఎలక్టోరల్ రోల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం రేణిగుంట మండలం స్థానిక పాంచాలి వీధి నందు బిఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఎస్ఎస్ఆర్ -2025 ఇంటింటి సర్వేను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. పక్కాగా ఇంటింటి ఓటర్ జాబితా వెరిఫికేషన్ నిర్వహించి లోపాలు లేని ఫోటో ఎలక్టోరల్ రోల్ తయారు చేయాలని, ఏదైనా పొరపాట్లు వస్తే సంబంధిత అధికారి బాధ్యులవుతారని, చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇంటిలోని వారి పీఎస్ఈ, డిఎస్ఈ ఓటర్ వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని అందులోని ఫోటో ప్రస్ఫుటంగా కనిపించేలా ఉందా అని చూసి అవసరమైతే మరొక సారి ఫోటో సేకరించాలని, కుటుంబంలోని సభ్యుల వివరాలు సరిచూసుకుని వారిలో ఎవరైనా మరొక పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంటే వారితో మాట్లాడి వారి అంగీకారం మేరకు ఒక చోట తొలగించి కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా నిర్దేశిత ఫారంలో వివరాలు నింపిన మేరకు చర్యలు తీసుకోవాలని, లోపాలు లేని డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీకాళహస్తి రవి శంకర్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, ఎంపిడిఓ విష్ణు, గ్రామ వార్డు బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## చిన్నశేష వాహనంపై గణనాథుని దర్శనం



వివరాలు 8లో



## బలిజ సంఘం ప్రెసిడెంట్‌గా రూపేష్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పి.జే.సీ కళ్యాణ మండపం వద్ద బుధవారం బలిజ అభ్యుదయ సేవా సంఘం నూతన ప్రెసిడెంట్‌గా వి.ఎమ్.రూపేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు సుధాకర్, ప్రెసిడెంట్ పిజెసి.బాబు, కార్యదర్శి కిరణ్ డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, ఏకే మూర్తి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జయశంకర్, పిపిఎస్ కార్యదర్శి నరసింహులు, బలిజ సంఘం సభ్యులు అందరూ కలిసి సరస్వతి హోటల్ అధినేత ను బలిజ సంఘం ప్రెసిడెంట్‌గా వి.ఏమ్ రూపేష్‌ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన ప్రెసిడెంట్ మాట్లాడుతూ బలిజ అభ్యుదయ సేవ సంఘం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.సంఘమ్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. సంఘం అనుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలోమునిరాజా, రఘు, సుబ్బ నాగయ్య, జనార్ధన్, అరుణ్, చైతన్య మోహన్, అమ్ములు, కోటి, దైవప్రసాద్, హేమంత్, హేమగిరి, శ్యామ్, కిషోర్, శ్రీధర్, రవి, శంకరన్న, జగదీష్, సుబ్రహ్మణ్యం, గణేష్, రామ్ జయం, తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ విలువలపై ధార్మికోపన్యాసం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరంలోని సాయి గార్డెన్ సిటీ నందున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌సహ ప్రాంత కుటుంబ ప్రభోధన్ సంయోజక్ ప్రభాకర్ రాజు ధార్మికోపన్యాసం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. భక్తితో పాటు కుటుంబ విలువలు సంస్కృతి వారసత్వ సంప్రదాయాల పైన ఆయన ప్రసంగించారు. పూర్తి సాంప్రదాయ బద్దంగా శాస్త్రబద్దంగా భక్తిభావంతో కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను మేమెంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుణశేఖర్,డాక్టర్ మాధవిలత, ఆనందబాబు, తులసినాథం నాయుడు, బాలకృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాసులురెడ్డి, దేవ కుమార్, పూజారి లక్ష్మీనారాయణ, ఆర్ఎస్ఎస్ ఖండ వాహ జనార్ధన్, గజేంద్ర,తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు ఎస్వీయూ అధికారుల సాయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వరద బాధితుల సహాయార్థం ఎస్వి యు అధికారులు ఒకరోజు బేసిక్ పే కట్ చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల్లో విధులు నిర్వహించే ఉద్యోగస్తులు, విశ్రాంతి ఉద్యోగస్తుల జీతభత్యాల్లో నుంచి ఒకరోజు బేసిక్‌పేను కట్ చేసుకుని సీఎం సహాయ నిధికి అందజేయాలని వర్సిటీ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడులను కలసి బోధనేతర వినతి పత్రం ఇచ్చి కోరారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పీకే సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి ఎన్.సుబ్రహ్మణ్యం, టైం స్కేల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్ష, కార్యదర్శులు, హాస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, ఎన్ఎంఆర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.



## ఘనంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు, వైఎస్ఆర్సిపి పార్లమెంట్ ఫ్లోర్ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎస్వియు ప్రధానద్వారం వద్ద వైయస్సార్ విద్యార్థి విభాగం, రాయలసీమ విద్యార్థి విభాగం ఇంచార్జ్ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై ఏర్పాటుచేసిన భారీ కేకను కట్ చేసి నాయకులకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మిథున్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపించే వ్యక్తి అని కొనియాడారు. అటువంటి ఆయన భవిష్యత్తులో శ్రీవారి ఆశీస్సులతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థి సంఘం నేత హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సంఘం అభ్యున్నతి కోసం, పార్టీ సంక్షేమం కోసం, కార్యకర్తల అభివృద్ధి కోసం, ప్రజాసేవ కోసం నిత్యం తపించే మిథున్ రెడ్డి రాము ఎల్లప్పుడూ అంతగా నిలుస్తామని తెలియజేశారు. ప్రజా సమస్యలపై తక్షణం స్పందించే నాయకుడు మిథున్ రెడ్డి అని కొనియాడారు. ముందుగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మొబైల్ బ్లడ్ బ్యాంక్, రూయా హాస్పిటల్ అత్యవసర విభాగం వారికి 60 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్, జిల్లా నాయకులు వీరేంద్ర వర్మ, విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్యూటీకి డుమ్మా

(మొదటిపేజీ తరువాయి)

అడ్రస్‌ను తిరుపతికి మార్చేశారు. ఇక్కడి నుంచి ఏకంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వారు ఆన్లైన్లో క్లాసులను బోధిస్తున్నారు. నాగేశ్వరరావు తిరుపతిలోని నారాయణ నెల్లూరులోని స్ఫూర్తి ఒంగోలులోని వికాస్ గుంటూరులోని సిసిఈ అవనిగడ్డలోని విద్యా నికేతన్ విజయవాడలోని గురుకోచింగ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్నారు. ఇక వెంకట్రావు అయితే తిరుపతిలోని నారాయణ నెల్లూరులోని వాల్మీకి కర్నూల్లోని అశోక విజయవాడలోని గురు కోచింగ్ సెంటర్లలో ఆన్లైన్ ద్వారా క్లాసులు చెప్పుకుంటూ గడిపేస్తున్నారు. ఉపాధ్యాయులు కదా వారికి ఎలాంటి ఒత్తిడి లేకుండా తీరికగా క్లాసులు చెప్పుకుంటూ గడిపేస్తున్నారు.

**ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వారికి వరం...** ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాయి అంటే కోచింగ్ సెంటర్లకు పండగే... కానీ వీటిని పర్యవేక్షించాలి అంటే ఏ అధికారి ముందుకు రాడు వీటికి ఎలాంటి అనుమతులు ఉండవు. కనీసం ఇక్కడ పనిచేసే సిబ్బందికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు కూడా ఉండవు వారు యదేచ్ఛగా ప్రభుత్వ సంస్థలలో ప్రభుత్వ పరిధిలో పనిచేసుకుంటూ ఈ కోచింగ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తుంటారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుండడంతో వీరికి వరంగా మారింది. ఎటు చూసినా నిరుద్యోగ జీవితాలతో వీరు చెలగాటమాడుతూ ఎలాంటి అనుమతులు ఎలాంటి పూర్తిస్థాయిలో అర్హత కలిగిన ఫ్యాకల్టీ లేకుండా కేవలం తూతూ మంత్రంగా వీటిని నిర్వహిస్తున్నారు. అధి కారుల పర్యవేక్షణ పూర్తిగా కొరబడడంతో వీరి వ్యవహారం అత్యంత చాకచక్యంగా కొనసాగి పోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పరిధిలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు తప్పుదోవ పట్టి తమ విధులను ఎగ్గొట్టి ఏకంగా ఆన్లైన్ క్లాసులను తాము విధులు నిర్వహించే సమయాలలో యథేచ్ఛగా నిర్వహించుకుంటున్నారు. వీరికి ఎలాంటి అడ్డుఅదుపు లేకపోవడంతో ఈ వ్యవహారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగిపోతుందని తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు.



నాగేశ్వరరావు, ప్రభుత్వ టీచర్


వెంకట్రావు, ప్రభుత్వ టీచర్

## అక్రమంగా గ్రావెల్ దందా.... పట్టించుకునే నాథుడెవరు?

(మొదటిపేజీ తరువాయి)

గ్రావెల్ అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పెళ్లకూరు మండలంలోని సంబంధిత అధికారులు నిద్రావస్తులో ఉన్నారా అంటే అది నిజమే అని చెప్పాలి. ఎందుకంటే చెరువులలో అక్రమంగా గ్రావెల్ జెసిబిలతో తవ్వినా పట్టించుకోవడం లేదన్న వాదన వినిపిస్తోంది.ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు గ్రామాల్లో ఏది జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెరువులో గ్రావెల్ తవ్వాలంటే ప్రభుత్వ అనుమతులు ఉండాలి.కానీ ఎటువంటి అనుమతులూ లేకుండానే ఇష్టానుసారంగా జెసిబి పెట్టి తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు.ఈ అక్రమార్కులతో రెవెన్యూ సిబ్బంది చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి ఆరు లైన్ ల విస్తరణ లో భాగంగా రోడ్డు పనులను గ్రావెల్ కావాల్సి ఉంది.ఈ మేరకు గ్రావెల్ రవాణాకు ఎలాంటి అనుమతులు లేకుండా పట్టపగలే భారీ ఎత్తున జేసీబీ పెట్టి లారీలతో అక్రమంగా గ్రావెల్ తరలించి ప్రకృతి సంపదను కొల్లకొడుతున్నారు.చెరువులో ఉన్న ఎర్ర బంగారాన్ని అక్రమార్కులు అమ్మేసి కోట్లు కూడబెడుతున్నారు.

**ప్రభుత్వ ఆదాయాన్ని మింగేస్తున్నారు...** ప్రభుత్వ భూముల్లో చెరువులలో మట్టి మాఫియా దర్జాగా ఎర్రమట్టిని తరలిస్తూ,కోట్లాది రూపాయలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.చెరువులో మట్టి తీయడానికి తరలించడానికి రెవెన్యూ శాఖ ద్వారా పరమైన అనుమతుల తీసుకోవాలి. అదేవిధంగా ఏ గ్రామ పంచాయతీ పరిధిలో ఉంటుందో ఆ గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకొని మట్టి తరలించాల్సి ఉంటుంది.గ్రామపంచాయతీకి కూడా కొంత రాయల్టీ రూపంలో చెల్లించుకోవాలి, అదేవిధంగా రెవెన్యూ యంత్రాంగానికి కొంత రాయల్టీ రూపంలో చెల్లిస్తేనే మట్టి తరలింపుకు అనుమతులు ఇస్తారు. ఇవేమీ లేకుండా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయాన్ని గండికొడుతూ కొందరు అక్రమార్కులు మట్టి దందాను కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ రకంగా మాఫియా రెచ్చిపోవడంతో వారికి అడ్డు చెప్పడానికి గ్రామ ప్రజలు సైతం భయపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు మట్టి మాఫియా పై చర్యలు తీసుకొని తమ గ్రామ సహజ సంపద అయిన మట్టిని తరలించకుండా చూడాలని వేడుకుంటున్నారు.

## వరద బాధితులకు రైతు రూ. 10వేలు సాయం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వరద బాధితుల సహాయార్థం ఓ సామాన్య రైతు రూ.10వేల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పలమనేరు మండలం టీ.వడ్డూరు పంచాయతీ బెరుపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి అనే రైతు వరద బాధితులకు తన వంతు సాయంగా రూ.10వేల చెక్కును స్థానిక టీడీపీ కార్యాలయానికి చేరుకొని మండల నాయకులకు అందించారు. ఈ మొత్తాన్ని సిఎం సహాయ నిధికి పంపాలని ఆయన కోరారు. ఓ సామాన్య రైతుగా ఉండి బాధితులకు తన వంతుగా సాయం అందించడం పట్ల పలువురు ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగరాజు రెడ్డి, నాయకులు స్వతంత్ర బాబు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బారెడ్డిపాలెం వద్ద నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలి

### గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా

**వాకాడు, మేజర్‌న్యూస్:** గత ఏడాది డిసెంబర్ నెలలో సంభవించిన భారీ వర్షాలు,వరదల కారణంగా దెబ్బతిని కొట్టుపోయిన వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెన నిర్మాణ మరమ్మత్తుల పనులను త్వరిత గతిన పనులను ప్రారంభించాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా సంబంధిత అధికారులను ఆదేశించారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం వరద ముంపు ప్రాంతాలను బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, ప్రజలను ఇక్కడ సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. రెయిన్ సీజన్ ప్రారంభం కాకముందే బ్రిడ్జి మరమ్మత్తు పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది లేకుండా కాపాడాలన్నారు. అనంతరం వారం రోజుల్లో పనులు ప్రారంభించే విధంగా సంబంధిత ఉన న్నత ధికారులతో ఆయన ఫోన్లో ఆదేశించారు. ఈయన వెంట ఇరిగేషన్ డీఈ సుబ్బారావు, రెవిన న్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.



## వినాయకునికి ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ తూర్పు వీధిలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడు బుధవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి కోట చెరువు దళిత వాడికి చెందిన చెక్కభజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తూర్పు వీధి వినాయక చవితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఘనంగా గణపయ్య నిమజ్జనం...** కార్వేటినగరం మండలం కొల్లాగుంట పంచాయతీలో వినాయక చవితి 5వరోజు ముగియడంతో బుధవారం దాదాపు గణనాథుని విగ్రహాలు నిమజ్జ నానికి తరలించారు. భక్తులు వినాయక నిమజ్జన యాత్ర ర్యాలీని అట్టహాసంగా కొనసాగించారు. వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేషుడికి భక్తులు వీడ్కోలు పలికారు. గణపతి బప్పా ఒరియా అంటూ డ్రమ్స్, కోలాటలు, చెక్క భజనలు, మేల తాళాలు, వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామపురవీధులలో సంబరాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. కొన్ని చోట్ల వినాయకుడి లడ్డు వేలం నిర్వహించారు. నిమజ్జన ప్రాంతంలో సాంస్కృతిక నృత్యాలతో అలరించారు.

## వేలంలో ప్రసాదం దక్కించుకున్న ఎంజీ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పట్టణంలోని బాల గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గణపతి లడ్డు ప్రసాదాన్ని బహిరంగ వేలంలో లడ్డుని పాడి దక్కించుకున్న రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి ప్రసాదం అందుకున్న అనంతరం ఎంజిరెడ్డి మాట్లాడుతూ ఈఏట వేలంలో గణపతి లడ్డు ప్రసాదం దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలుగు ప్రజలకు తొలి పండగగా జరుపుకుంటున్న వినాయక చవితి ఈ పండుగకు ప్రసాదం దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## వరద బాధితులకు లక్ష ఆర్థిక సహాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులకు అండగా నిలవడానికి కుప్పం రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. టీడీపీ కార్యాలయంలో లక్ష రూపాయల చెక్కును నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ మునిరత్నంకు అందజేశారు. వరద బాధితులకు సహాయ సహకారాలు అందించిన రూరల్ పార్టీ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్‌ను మునిరత్నం అభినందించారు.



## ద్రావిడ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులు ఆర్థిక సాయం

**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలో తోటమాలిగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ గత సంవత్సరానికి పైగా జీతాలు రాకపోవడంతో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య ప్రయత్నం చేసిన విషయం విధితమే. అయితే ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న రామకృష్ణ కుటుంబానికి అండగా ద్రావిడ వర్సిటీ తోటి తాత్కాలిక ఉద్యోగులు అండగా నిలిచారు. సంవత్సరానికి పైగా జీతాలు రాకున్నా తాత్కాలిక ఉద్యోగులందరూ చందాలు వేసుకుని 41 వేల రూపాయల నగదును రామకృష్ణ కుటుంబానికి అందజేశారు. త్వరలోనే ఇంచితాలు మంజూరు అవుతాయని అధైర్యపడవద్దని కుటుంబానికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా తాత్కాలిక ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తోటి ఉద్యోగులందరూ సాయం చేస్తామని స్పష్టం చేశారు.



## గణపతి బప్పా మోరియా

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఒక్కొక్కటిగా వీధి, వీధిన ప్రారంభమైన నిమర్జనాలు, పట్టణంలో మారుమ్రోగిన గణపతి నామస్మరణలు,అదరగొట్టిన డ్యాన్సులు, బళ్ళారి డ్రమ్స్ తో దద్దరిల్లిన చౌడేపల్లి బజారు వీధి, కుమ్మర వీధి,మంగళవీధి, టీచర్స్ కాలనీ, నాయుని వారి పాళ్యం ఇలా ఒక్కొక్కటిగా ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వినాయక నిమర్జనాలు రాత్రి 7 గంటల వరకు వీధివీధినా గణపతులు, ఎటుచూసినా రంగులే రంగులు, గుర్తు పట్టడానికి కూడా వీలులేని విధముగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని, బళ్ళారి డ్రమ్స్‌తో ఆటపాటలతో ఘనంగా నిమర్జన కార్యక్రమం చేశారు.



## బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన కడ పీడీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరులోని బిసి హాస్టల్‌ను కడప ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ బుధవారం పరిశీలించారు. హాస్టల్లోని వసతులు గురించి పిల్లలకు అందు కున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ భవనాన్ని మొత్తం పరిశీలించి అవసరమైన మరమ్మత్తులను చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. టిడిపి నాయకులు నూతన హాస్టల్ నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని కడ ఆఫీసర్‌ను కోరారు. స్పందిస్తూ ఈ విషయంపై ప్రభుత్వానికి ముందుగానే నివేదిక అందించామని కొత్త హాస్టల్ భువన నిర్మాణం కొరకు అనుమతులు కూడా వచ్చాయని త్వరలోనే నిర్మాణానికి కావాల్సిన పనులు కూడా చేపడతామని తెలిపారు. అంతవరకు విద్యార్థులు వుండడానికి ఇప్పుడున్న భవనాన్ని మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డిఈ పురుషోత్తం పిఆర్ ఏఈ కృష్ణయ్య, ఆర్డబ్ల్యూఎస్, ఏఈ మనోజ్ఞ, ఆర్డబ్ల్యూఎస్ మీనాక్షి, పంచాయతీ కార్యదర్శి వనిత, సర్పంచ్ లక్ష్మి మురుగేష్, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, టిడిపి నేతలు జయరాజు, మురళి, నారాయణ పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు కాంట్రాక్టు లెక్చరర్ల వినతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు లెక్చరర్ లు స్థానిక ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డిని కలసి బుధవారం వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టు లెక్చరర్ల రెగులరైజేషన్ అంశాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని వారు ఆయన్ను కోరారు. తనవంతు సాయం తప్పక చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్లు గురు ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేంద్ర కుమార్ లింగమయ్య, సురేష్, నూర్జాన్ ఉమామహేశ్వరి, పాల్గొన్నారు.



## ఘనంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద రాజంపేట పార్లమెంట్ సభ్యులు, వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి 47వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ కేకు కట్ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గాజుల రామ్మూర్తి, వైకాపా మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు, మాజీ ఆసుపత్రి కమిటీ అభివృద్ధి చైర్మన్ కళ్యాణ్ భరత్, మాజీ బోయకొండ మెంబర్ పవన్, హరీష్ రాయల్ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు నాగభూషణం రెడ్డి, రవికుమార్, భాస్కర్ రెడ్డి, జంగాలపల్లి వెంకట్రమణ, మార్కెట్ కమిటీ మాజీ సభ్యుడు ఐరాల సుబ్రమణ్యం, పద్మనాభ రెడ్డి, సనావుల్లా, బాబాజాన్, పరికి దొనబాబు, సురేందర్ రెడ్డి, గోపి పాల్గొన్నారు.

## జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక అటవీ శాఖ కార్యాలయం వద్ద బుధవారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ శివన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ శాఖలో పనిచేస్తున్న ఎంతోమంది అమరవీరులయ్యారని అలాంటి వారిని మనం ప్రతి సంవత్సరం సంస్మరణ చేసుకోవడం విధితమే అన్నారు. అలాంటి వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం అటవీ ప్రాంతంలోకి వెళ్లేటప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలని లేనిచో ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో ఉన్న సంపదతో పాటు వన్యప్రాణులను కూడా కాపాడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. మనం అటవీ ప్రాంతంలోకి వెళ్లేటప్పుడు ఏనుగులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు పాటించాలన్నారు. మనమల్ని నమ్ముకొని కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. అటవీ శాఖలో పనిచేస్తూ చనిపోయిన వారి ఆత్మకుశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డివైఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్ఎస్ఓలు సురేంద్ర, అరుణ్ భాష, గార్డ్ రాధాకృష్ణ, ప్రేమలతలు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

### సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శ్రీనివాసరావు స్పష్టం

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

పలమనేరు పట్టణ పరిధిలోని జెవిలి వీధి నందు గల సీనియర్ సివిల్ కోర్ట్‌లో జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఈ జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు కలసి విజయవంతం చేసేందుకు తోడ్పడాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణ పరిధిలోని జవిలి వీధి నందుగల సీనియర్ సివిల్ కోర్టులో పట్టణ సమీపంలోని జూనియర్ సివిల్ కోర్ట్ సబ్ కోర్ట్ ఆవరణలోని స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టుల నందు జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల14వ తేదీన శనివారం చేపడుతున్నమన్నారు.ఇందులో ఎన్నో.ఏళ్లుగా కక్షిదారులకు సంబంధించిన పెండింగ్లో ఉన్నపలు కేసులను న్యాయవాదులు పోలీసులు సమన్వయంతో కలిసి కేసుల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలన్నారు.రాజీమార్గమే రాజమార్గమని కక్షిదారులు వీటిని గుర్తించి ఇరుపార్టీలు సమన్వయంతో ఆవేశాలకు గురికాకుండా కేసులు పరిష్కారానికి ముందుకు రావాలని ఆయన కోరారు.



## 49 మంది గ్రామ వార్డు మహిళా పోలీసులకు పోస్టింగ్

### - ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరుక్రైమ్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా 49 మంది గ్రామ, వార్డు మహిళా పోలీసులకు కౌన్సెలింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పోస్టింగులు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు చిత్తూరు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్, పోస్టింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 140 మంది హాజరయ్యారు. పోస్టింగు కోరుకునే ఉద్యోగార్థి తన స్వగ్రామం, వార్డు ఉండే సచివాలయం కాకుండా ఇతర సచివాలయాలను కోరుకోవాలని సూచించారు. అంతే కాకుండా ఖాళీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను ప్రొజెక్టర్ డిస్ప్లే పై ఉంచి ఒక దానిని ఎంపిక చేసుకోమని ఉద్యోగార్థులకు అవకాశం ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఉద్యోగార్థుల అభీష్టం మేరకు 49 మందికి పోస్టింగు కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కె.యం.వి. మోహన్ రావు, ఆఫీస్ సూపరింటెండెంట్‌లు, క్లర్క్‌లు, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

### - కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, కమిషనర్
### - రూ. 3.10 లక్షలు పలికిన లడ్డూ



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థలో బుధవారం సాయంత్రం వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్. మౌర్య, కార్పొరేటర్ ఆర్. సి. మునికృష్ణ తదితరులు ముందుగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి వద్ద ఉంచిన లడ్డు వేలం పాట నిర్వహించారు. పోటా పోటీగా జరిగిన ఈ వేలం పాటలో ఇంజినీరింగ్ విభాగం వారు 3.10 లక్షల రూపాయల హెచ్చు పాటపాడి లడ్డును దక్కించుకున్నారు. ఇంజినీరింగ్ విభాగపు అధికారులకు మేయర్, కమిషనర్ లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఐదు రోజులు పాటు ఘనంగా పూజలు నిర్వహించామని అన్నారు. ఐదవ రోజైన బుధవారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రజలు అందరూ జాగ్రత్తగా నిమజ్జన వేడుకల్లో పాల్గొనాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. మునిసిపల్ కార్యాలయం నుండి ఊరేగింపుగా వెళ్లి వినాయక సాగర్‌లో అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో అదనపు కమీషనర్ చరణ్ తెజ్ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, సెక్రటరీ రాధిక, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, ఆర్.ఓ.లు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మేనేజర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగహారతి ఊరేగింపు

### - ఆలయంలో పోటెత్తిన భక్తులు

**రేణిగుంట, మేజర్ న్యూస్:** మండలంలోని కరకంబాడిలో శ్రీ కట్ట పుట్టాలమ్మకు రెండు రోజులపాటు నిర్వహించే జాతర మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం తెల్లవారుజామున దేవాలయ వంశపారపర్య ధర్మకర్త కురకాలవ రామచంద్రయ్య,



వాసు ఇంటిలో ఉన్న నాగ హారతిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ కట్ట పుట్టలమ్మ అమ్మవారికి ఆలయ ధర్మకర్త రామచంద్రయ్య నాగ హారతితో హారతి ఇచ్చారు. అనంతరం రామచంద్రయ్య ఇంటికి టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ బత్తల చెంగల్రాయులు చేరుకొని నాగ హారతిని దర్శించుకున్నారు. కుర కాలవ వాసు మాజీ ఎమ్మెల్సీని శాలువాతో సన్మానించి గజమాల వేసి సత్కరించారు.బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, టిడిపి నాయకుడు డాలర్స్ దివాకర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అతిథులను ఆలయ మర్యాదలతో సత్కరించారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.రెండు రోజులు పాటు జరిగిన జాతర మహోత్సవాలు వైభవంగా ముగిసాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా రేణిగుంట అర్బన్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## కాంగ్రెస్ బలోపేతానికి పార్టీ శ్రేణులను సిద్ధం చేయండి

### - పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్, రూరల్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి పూర్ వైభవం తెచ్చేందుకు పార్టీ శ్రేణులు సన్నిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీలో నూతనంగా పదవులు చేపట్టిన పార్టీ నేతలు బుధవారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో వై.ఎస్.షర్మిల రెడ్డిను కలసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు నాయకులు ఎప్పుడు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. షర్మిలను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు బాల గురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నర్సింహులు ఉన్నారు.



## మహిళలందరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

### - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో పింక్ బస్ సేవలందిస్తోందని, 35 ఏళ్లు దాటిన మహిళలందరూ తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు. దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలోని తనియాళి గ్రామ సచివాలయంలో బుధవారం ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.పింక్ బస్సును పరిశీలించి, అక్కడ అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారని వివరించారు. పింక్ బస్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, దొరవారిసత్రం పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ వి.చైతన్య, స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.పద్మావతి, సర్పంచులు టి.సుబ్బమ్మ, ఎన్. చెంగయ్య, స్థానిక నాయకులు నాగేంద్ర నాయుడు, వీరరాఘవులు, నర్సింగ్ సిబ్బంది, స్థానిక డాక్టర్ చంద్రకళ, ఎంల్ హెచ్ పి, జ్యోతమ్మ, ఏఎన్ఎం, హారతి, సౌజన్య, ఆశా వర్కర్లు అమరావతి, మంజుల పాల్గొన్నారు.

## వేనాడు దర్గాలో ఘనంగా గందోత్సవం

### - ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ విజయ శ్రీ దంపతులు




**తడ, మేజర్ న్యూస్:** మండలంలోని వేనాడులో ఉన్న షేక్ దావూద్ షా వలి అల్లా తాత దర్గా 29వ గందోత్సవం మంగళవారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైంది ఆసియా ఖండంలో ప్రసిద్ధిగాంచిన 144 అడుగుల పొడవున్న బాబా సమాధిని ప్రత్యేక విద్యుత్ లైట్లతో కడప నుంచి తెచ్చిన పుష్పాలతో అంగరంగ వైభవంగా అలంకరించారు దర్గా ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలంకరణ కాంతులతో వెలిగిపోయింది ఉదయం నుంచే దర్గాకు మన రాష్ట్రం నుంచే కాకుండా తమిళనాడు తెలంగాణ కర్ణాటక కేరళ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు ఉర్దూ ఖవ్వాలి, ఫకీర్ల డప్పుల విన్యాసాలు భక్తులను సందడి చేశాయి సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన గందోత్సవాలు బుధవారం తెల్లవారుజామున ముగిశాయి గ్రామంలో పేర్ల చేవిడ వద్ద మత పెద్దల ఆధ్వర్యంలో ప్రార్థనలు పూజలు నిర్వహించారు గంధాన్ని ప్రత్యేక వాహనంలో ఊరేగించి తెల్లవారుజామున దర్గాకు చేరుకొని చుట్టూ గంధం బిందెలతో ప్రదక్షిణాలు చేశాక గంధం లేపనం చేశారు. ఈ గందోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవలు విజయశ్రీ, పార్థసారథి దంపతులు విచ్చేశారు. వీరికి వేనాడు సర్పంచ్ కటారి అన్నపూర్ణ, టిడిపి నాయకులు ఎం సుదర్శన్ మొదలి, గ్రామ పెద్దలు స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే దంపతులను శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే దంపతులు వేనాడు గ్రామం నుండి గ్రామ పెద్దలతో కలిసి బాబా చెంతకు సారెతో బయలుదేరి సారెను సమర్పించారు అనంతరం బాబా సమాధి వద్ద గంధం ఉత్సవంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. దర్గా ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సూళ్లూరుపేట సిఐ పి మురళీకృష్ణ, తడ ఎస్సై కే కొండప్ప నాయుడు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గూడూరు డిఎస్పి చెంచు బాబు ఆదేశాల మేరకు ముగ్గురు సీఐలు ఎనిమిది మంది ఎస్సైలు 100 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ గందోత్సవం మొక్కుబడిగా నిర్వహించారని అయితే టిడిపి ప్రభుత్వం అధికారులకు రావడంతో స్థానిక నాయకుడు లాయర్ సుదర్శన్ మొదలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని గ్రామస్తులు మరియు దర్గాకు విచ్చేసిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.







# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాలలో ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రస్తుతం మంజూరైన పనులను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన,చేపట్టనున్న పనుల పురోగతి పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ ల్యాడ్స్ ధులతో సిసి రోడ్లు,డ్రైనేజీ లు,బస్ షెల్టర్లు, కమ్యూనిటీ హాల్స్ తదితర అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో భాగంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని ఈ దిశగా అధికారులు పనిచేయాలన్నారు. ఇందు లో భాగంగా గతంలో ఎంపీ ల్యాడ్స్ కింద రూ.9 కోట్ల తో 172 పనులు మంజూరు కాగా ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పనులు పూర్తయిన వెంటనే అందుకు సంబంధించిన పిల్లలు అప్లోడ్ చేయాలని ఇందుకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. ప్రస్తుతం ఎంపి ల్యాడ్స్ నిధులు ఒక కోటి 69 లక్షలతో 37 పనులు మంజూరు చేయడం జరిగిందని ఆ పనులను కూడా వెంటనే ప్రారంభించాలన్నారు. గతంలో మంజూరై పురోగతిలో ఉన్న పనులకు సంబంధించి పిఆర్, మున్సిపాలిటీ లో చేపట్టిన పనుల పురోగతి పై సంబంధిత శాఖ అధికారులతో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, సిపిఓ సాంబ శివా రెడ్డి,పి ఆర్ ఈఈ చంద్ర శేఖర్ రెడ్డి, డిపిఓ లక్ష్మి వివిధ ప్రతిభావంతుల శాఖ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**
**- శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కావలసిన ఆధునిక పరికరాలు, లాబొరేటరీ శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ఏదైనా తక్కువ ఉన్నవాటిని నిబంధనల మేరకు త్వరలో అందుబాటులోకి తెస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని, వైద్యాధికారులు మెరుగైన వైద్యం ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి వార్డులో అడ్మిషన్ లో ఉన్న పేషెంట్ తో మాట్లా డుతూ చికిత్స ఎలా ఉంది అని, డబ్బులు ఏమైనా తీసుకున్నారా అని, ఆహారం ఆస్పత్రిలో అందిస్తున్నది ఎలా ఉందని ఆరా తీశారు. సర్జరీలు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కింద చేస్తున్నారా అని అడుగగా వారు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కింద సర్జరీ చేశారని, మెరుగైన వైద్యం అంది స్తున్నారని, ఆహారం బాగుందని తెలిపారు. అనంతరం లేబరేటరీని పరిశీలించి ఆధునిక పరికరాలు, తదితర ఎక్విప్మెంట్లు, రక్త పరీక్షలు



సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి సూప రింటెండెంట్ విజయలక్ష్మి, సివిల్ ఆర్ఎమ్ఓ డాక్టర్ మధు తదితర వైద్యాధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ వారు తెలిపిన వివరాల మేరకు ఆస్పత్రి జనరేటర్ చాలా కాలం నుండి పనిచేయడం లేదని తెలుపగా ఎమ్ఈఐడిసి అధికారికి కలెక్టర్ ఫోన్లో మాట్లాడి వారంలోపు జనరేటర్ మరమ్మతులు పూర్తిచేయాలని ఆదేశించారు. కంటి ఆపరేషన్లు చేసే సీనియర్ కంటి వైద్యాధికారి అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఆప్తాల్మిక్ ఓటి సేవలు కంటి శస్త్ర చికిత్సలు ఈనెల 20 వతేదీ నుండి అందుబాటులోకి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు ఏరియా ఆసుపత్రికి సుమారు 500 మంది పైన రోగులు ఓ.పి ఉంటుందని వైద్యాధికారులు తెలిపారు. డెంటల్ ఇంప్లాంట్ కొరకు వైద్యాధికారులు కొంత పరికరాలు కావాల్సి ఉన్నాయని తెలుపగా కలెక్టర్ దానిపై సానుకూలంగా స్పందించి ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచనలు చేశారు. జనరల్ మెడిసిన్ వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉన్నదని తెలుపగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొరకు డిప్యూటేషన్ చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల సంక్షేమానికి కృషి

**- గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం డిపో అధ్యక్షులు పురుషోత్తం ఆచారి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎంప్లాయిస్ యూనియన్ గౌర అధ్యక్షులు. దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అం జూరు తారక శ్రీనివాసులు జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ ,జిల్లా కార్యదర్శి తాండయం సత్యనారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి జొన్న సతీష్ నాయుడు. ఇతర జిల్లా నాయకులు డిపో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం వివిధ యూనియన్ నుండి సుమారు 20 మంది ఎంప్లాయిస్ యూనియన్ కుటుంబంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ యూనియన్ నుండి సుమారు 20 మంది ఎంప్లాయిస్ యూనియన్ కుటుంబంలో వచ్చినందుకు చాలా సంతోషకరంగా ఉందని తెలియ జేశారు. ఎప్పుడు కూడా ఒక కార్మిక సంస్థ నిలబడాలి అంటే ఒకటి రెండు సంవత్సరాల కూడా నిలబడి నా కూడా ఆ సంస్థ కొనసాగా లంటే కూడా చాలా కష్టదాయకంగా ఉంటుందని తెలియజేశారు. ఒక కార్మిక సంఘం సుమారు 75 సంవత్సరాలుగా కొనసాగుతుంది అంటే ఆ యొక్క కార్మికులు నిబద్ధత ఆ కార్మికుల నిజాయితీ ఆ కార్మికులు ఉండేది నిస్వార్థ ఉంటారు అదేవిధంగా ఈ ఎంప్లాయిస్ యూనియన్ గత ఐదు సంవత్సరాలలో అనేక రకాలు ఇబ్బందులు వచ్చాయి ఈ శ్రీకాళహస్తిలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉండి ఉద్యోగం చేసే దానికి కూడా భయపడి పరిస్థితి ఏర్పడింది అటువంటి పరిస్థి తుల కూడా ఉద్యోగం అయినా వదులుకుంటాము కానీ ఎంప్లాయిస్ యూనియన్ ని వదులుకోమని మన మధ్యలో లేని వ్యక్తి నా మిత్రుడు కీ:శే: ఎన్వీఎస్ బాబు అని తెలియజేశారు. ఆయన మరణం ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘానికి తీరని లోటు అని, కార్మికులకు కోసం నిరంతరం కృషి చేశారన్నారు. అటు వంటి నిబద్ధత కలిగిన నాయకత్వం కలిగిన ఎంప్లాయిస్ యూనియన్ అని తెలిపారు. అదేవిధంగా ఈ ఎంప్లాయిస్ యూనియన్‌లో సుమారు 200 మంది సభ్యత్వని చేరుకుందని చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ యొక్క 200 మంది ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు కష్టపడి సభ్యత్వాన్ని పెంచాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక సభ్యులందరూ కూడా ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి వాళ్ల సమస్యలు అన్నింటి కూడా తీర్చి విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు డిపో సెక్రటరీ, పి.శ్రీనివాస్ కుమార్, సూరిబాబు, సిసి రావు, నరసింహులు,కె సి రెడ్డి, ఎన్ ఎం రత్నం, కుప్పయ్య,టిఎల్ మూర్తి, గురవమ్మ, బి జె లక్ష్మి, నిర్మల, సరస్వతి, స్వర్ణలత, ఉష, భవాని, నిర్మల, రామకృష్ణ, రమేష్, వైకే మోహన్, ఎం ఎం బాబు, గాంధీ, ముని రామయ్య, నాగరాజు, గిరి, కెసి మోహన్, సునీల్, రామకృష్ణ మహిళ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయండి..ఎమ్మెల్యే థామస్

**- మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలి**
**- మండల సర్వేయర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే...**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ తమ గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు సమన్వయంతో తమ గ్రామాలను అభివృద్ధి చేపట్టాలని గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం పెనుమూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మహాసముద్ర హేమలత సురేష్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. మొదటగా విజ యవాడ వరద బాధితులు మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష చేపట్టారు. వ్యవసాయ అధికారి సోహార్ లత మాట్లాడుతూ రైతులకు బీడు భూముల్లో కొత్త ప్రభుత్వం విజన్ డాక్యుమెంటరీ పథకం ద్వారా భూముల్లో సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగించాలని సూచించారు. అలాగే మండ లంలో రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను ఆన్లైన్ ద్వారా ఈ కేవైసీ చేసి పంట భీమా నమో దును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా మండల అమలు అవుతున్న చెరువు పూడికతీత పనులకు చెరువు మట్టిని వృధా చేస్తున్నారని వాటిని రైతులకు వారి పంట పొలాల్లో వేసుకునేందుకు మోదించాలని జెడ్పిటిసి దొరస్వామి యాదవ్ కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించి తమ గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలన్నారు. రెవెన్యూ శాఖలో అత్యధికంగా ఫిర్యాదులు అందుతు న్నాయని, మండల సర్వే శ్రీనివాసులు ఓ రైతు వద్ద 7000 రూపాయలు లంచం అడిగినట్లు టీవీలలో వార్తలు వస్తున్నాయని దీనిపై లో వచ్చిన శ్రీనివాసులు నిలదీశారు. దీనికి పొంతనలేని సమాధానం ఇచ్చిన మండల సర్వేయర్ శ్రీనివాసులు పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని స్వచ్ఛందంగా తమ పదవులను రాజీనామా చేసి వెళ్ళిపోతే అభివృద్ధికి సహకరించినట్టు ఉంటారని ఆయన అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను ప్రజాసేవకు సేవకుడిగా ఉన్నానని పంచాయతీల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి వస్తే సమస్య పరిష్కారానికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపథకం ద్వారా చేతి వృత్తుల వారికి ప్రభుత్వం శిక్షణనిచ్చి, నలభైపైనల వడ్డీకి ఐదులక్షల వరకు ఋణ సదుపాయం కల్పిస్తుందని, అలాగే శిక్షణాకాలంలో రోజుకి ఐదువందల రూపాయలు స్టైఫండ్ ఇస్తారని, చేతి వృత్తుల వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దొరస్వామియాదవ్, ఐసీడియస్సీ సీడీపీఓ వినుతశ్రీ, మండల ప్రత్యేకాధికారి సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ ఏఈ తులసీప్రసాద్, ఏపీఓగుణశేఖర్, ఏపీఎం హరికృష్ణారెడ్డి, ఐసీడియస్సీ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, విద్యాశాఖాధికారులు రాజేంద్రన్, బాస్కరనాయుడు, ఈఓపిఆర్డీ మహేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శివయ్య సేవలో కేంద్ర మంత్రి సురేష్ గోపి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మ వార్లు దర్శనార్థం కొరకు కేంద్ర మంత్రి సురేష్ గోపి విచ్చేశారు. ఈ మేరకు దేవస్థానం అభివృద్ధికి రూ. 140 కోట్లతో ప్రతిపాదనలు, గుడిమల్లం అభివృద్ధికి రూ. 22 కోట్లతో ప్రతిపాదనలను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు మేరకు ఎన్డీఏ నాయకులు బిజెపి నేత కోలా ఆనంద్, తెలుగుదేశం నాయకులు రంగినేని చెంచయ్య నాయుడులు ద్వారా లిఖితపూర్వకంగా కేంద్రమంత్రికి వినతి పత్రం ఇచారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ పాల్గొన్నారు.

## హరిబాబుకు దళితవీర్ అవార్డు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సీనియర్ పాత్రికేయుడు, దళిత బహుజన ఫ్రంట్ రాయలసీమ కో–ఆర్డినేటర్ నత్తం హరి బాబు ప్రతిష్టాత్మక 'దళిత వీర్' అవార్డును అందుకున్నారు. గుంటూరు అరండల్ పేట ఎస్సి, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన దళిత పల్లెవీరుల మహోత్సవం ను పురస్కరించుకుని హరిబాబుకు అవార్డును అందజేయడం జరిగింది. చుండూరు దళిత పోరులో అమరుడైన కొమ్మెర్ల అనిల్ కుమార్ స్ఫూర్తితో దళిత, మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో విశేష కృషి చేస్తున్న దళితులకు ఈ 'దళిత వీర్' అవార్డును ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా అందిస్తున్నారు. ఆ కోవలో తన వంతు కృషి చేస్తూ దళిత బాంధవుడు అంబేడ్కర్ భావజాలంతో ముందుకెళ్తున్న హరిబాబుకు దళిత వీర్' అవార్డును బహూకరించడం జరిగింది. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, మాజీ మంత్రి డొక్కామాణిక్య వరప్రసాద్ చేతులు మీదుగా హరిబాబు అవార్డును అందుకున్నారు. హరిబాబుకు దళిత వీర్ అవార్డు రావడం పట్ల పలువురు సీనియర్ పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యారావు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు భూపతి సునీల్ కుమార్, వివిధ సంఘాలకు చెందిన పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



## చెక్కునత్తం పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో చెక్కునత్తం పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులును నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా రహదారులను శుభ్రం చేయడం, చెత్తాచెదారాలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాళ్లను వేయడం వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, నాయకులు చెక్కునత్తం మణి, మునిరత్నం, బీరప్ప, రాము, పంచాయతీ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణాపై వీఆర్వో దాడులు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** బుధవారం నాడు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి పై తహసీల్దార్ ఎస్. ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాలు మేరకు గ్రామ రెవిన్యూ అధికారి కళ్యాణి మెరుపు దాడులు చేశారు. మండలంలోని ముమ్మారెడ్డి పంచాయతీ నందు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తోలకాలు జోరుగా కొనసాగుతున్నాయి.



సమాచారం అందుకున్న విఆర్వో కళ్యాణి హుటా హుటిన మట్టి తరలించే ప్రదేశానికి వెళ్లి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ లను జేసీబీ లను స్వాధీనం చేసుకొని స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ పుల్లూరు పంచాయతీ పరిధిలో ఎ ప్రాంతం నుంచి ఐన ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్, ఇసుక, మట్టిని తరలించిన చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు. స్టేషన్‌కి తరలించిన పలు ట్రాక్టర్‌లపై వారు జరిమాన విధించారు.

## ఆనంద్ గౌడ్‌కు పరామర్శ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ ను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ఇటీవల శస్త్ర చికిత్స చేసుకుని కోలుకుంటున్నారు. బుధవారం ఆనంద్ గౌడ్ ను పద్మావతి నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇందులో 22వ డివిజన్ అధ్యక్షులు గుర్రం బాల, 21 డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ ఉన్నారు.



## ట్యాంకుబండ్‌పై పారిశుద్ధ పనులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపై ఉన్న ట్యాంక్ బండ్ పై మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకుపారిశుద్ధ పనులు చేపట్టడం జరిగింది ట్యాంక్ బండపై ఉన్న కలుపు మొక్కలు అన్ని తొలగించారు నిత్యము వందల మంది సంఖ్యలో అక్కడ వాకింగ్ చేస్తుండ డంతో వాకర్స్ వాకింగ్ చేసుకునే వీలుగా ఈ చర్యలు చేపట్టడం జరిగింది.

# 17న శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఈనెల 17వ తేదీ మంగళవారం స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని రాష్ట్రీయ సేవా సమితి (రాస్) బిల్డింగ్ ఆవరణలో శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి పూజా యజ్ఞ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహరాచారి తెలిపారు. బుధవారం



స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీని సెలవుదినంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. 17వ తేదీ మంగళవారం ఉదయం 8–30 నుండి 12–30 గంటల వరకు శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి పూజా యజ్ఞ మహోత్సవం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ యజ్ఞ మహోత్సవంలో 100 జంటల భార్యాభర్తలు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని ఐదు వృత్తులకు సంబంధించిన విశ్వ బ్రాహ్మణ కులస్తులందరూ అధిక సంఖ్యలో తమ కుటుంబాలతో సహా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం నాయకులు తిరుమల ఆచారి, ఉమాపతి ఆచారి, అశోక్ ఆచారి, కార్తీక్ ఆచారి, రామచంద్ర ఆచారి, అన్నామలై ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

### – కుప్పం మున్సిపల్ కమిషనరు వి.శ్రీనివాసులు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డు అనిమిగానిపల్లి నందు కుప్పం మున్సిపల్ కమిషనరు వి.శ్రీనివాస రావుచే నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ప్రజల నుండి వివిధ రకాల సమస్యలు విద్యుత్ పోల్స్, రోడ్లు, డ్రైన్లు, పెన్షన్, హౌసింగ్ స్కీంకు సంబంధించి దరఖాస్తులును స్వీకరించారు. ముఖ్యంగా హౌసింగ్ సంబందించిన పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలియజేసారు. స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీ దారులకు అక్కడికక్కడే ఎండార్స్ మెంట్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి అర్బన్ పార్టీ అధ్యక్షులు ఎస్.రాజకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యేంద్ర శేఖర్, మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్లు జాకీర్, సోమశేఖర్ తెదేపా నాయకులు ఆర్ముగం, భారతి త్రిలోక్ మరియు స్థానిక ప్రజా



ప్రతినిధులు, పురపాలక సంఘం సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## వినాయక పూజలో పాల్గొన్న దువ్వూరు బాలచంద్రారెడ్డి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సూళ్లూరు నాగరాజు పురం వీధిలో ఉన్న వినాయక విగ్రహం వద్దకు వినాయక చవితి ఉత్సవంలో భాగ మంగళవారం రాత్రి సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి విచ్చేశారు. వీరికి నాగరాజ పురం 8వ వార్డు కౌన్సిలర్ ఈదూరు వెంకటస్వామి, పూరి చెంగయ్య ఆహ్వానించారు. అనంతరం గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కళత్తూరు శేఖర్ రెడ్డినీ, సునీల్ రెడ్డి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరు పేట నాగరాజు పురం యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాజు పల్లి బస్ స్టాప్ దగ్గర 480 మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొవిజన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై హరికృష్ణరెడ్డి తెలిపారు వివరాల్లోకెళ్తే కొత్తపల్లి, మర్రిమాకులపల్లికి చెందిన భాస్కర్‌రెడ్డి, హరికృష్ణ రెడ్డి కర్ణాటక మధ్యాన్ని బొలెరో వాహనంలో రాజు పల్లి వద్దాతీసుకు వెళుతుండగా వారిని అదుపులోకి తీసుకునిరిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.



## ఘనంగా రాజంపేట ఎంపీ జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాజీ చైర్మన్ ఫక్రుద్దీన్ షరీఫ్ పట్టణ అధ్యక్షులు గంగారపు జయరామ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి పాల్గొని భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టడం జరిగింది. అలాగే మున్సిపల్ బస్టాండ్ లోని తోపుడుబండ్ల వ్యాపారస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అలీమ్ భాష మాజీ చైర్మన్ ఫక్రుద్దీన్ షరీఫ్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ యువ నాయకులు రాజంపేట ఎంపీ ప్రజానేత పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు జగనన్న ఆశయ సాధనలో ముందుకు నడుస్తూ పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా నిలుస్తున్న మా యువ నాయకుడు అల్లా ఆశీస్సులతో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రానున్న రోజుల్లో ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరింత ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైయస్సార్ పార్టీ మండల ఎంపీపీ లత బాలాజీ, ఆధ్వర్యంలో రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు సీట్లు ఏర్పాటు చేయడం జరిగినది. సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పదవులు అలం కరించాలన్నారు. ఈ కార్యక్రమానికి వైసిపి కార్యకర్తలు, ధనం జయవర్మ, ప్రభాకర్, పురంధర్, మురుగయ్య, ధన శేఖర్, గోపి, లోక నాథం, వెంకటరత్నం, శేషాద్రి, పవన్, నాగరాజ్, మోహనకుమారి, వైయస్సార్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## వరదబాధితులను ఆదుకోవడంలో చిల్లకూరు మండలం ముందు



గూడూరు, మేజర్‌న్యూస్: వరద బాధితులను ఆదుకోవ దంలో చిల్ల కూరు మండలం నుంచి మంచి స్పందన రావడంపై ఎమ్మెల్యే డా క్టర్ పాశం సునీల్‌కుమార్ సం తృప్తి వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి సూచనలతో మూడు రోజులుగా విజయవాడ సిటీలో సహాయ పునరావస కార్యక్రమాల పర్యవే క్షణలో తలమునకలై ఉన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి 38 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సమాయ నిధికి అందచేస్తే ఒక్క చిల్లకూరు మండలం నుంచే 7.25 లక్షల రూపాయలు రావడం విశేషమన్నారు. చిల్లకూరు మండలం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్పందించి తక్కువ సమయంలో విరాళాలు సేకరించి అందించారన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు వరద బాధితులను ఆదుకోవడంలో చూపిన విజ్ఞత పార్టీ అధినాయకత్వం నుంచి అభినందనలు వచ్చినట్లు తెలిపారు.

## పేద విద్యార్థినికి ఎమ్మెల్యే చేయూత



గూడూరు రూరల్, మేజర్‌న్యూస్: కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి చదువు మధ్యలోనే ఆపేయాల్సి వచ్చిన విద్యార్థినికి ఎంఎల్ఏ చే యూత ఇచ్చారు. బుధవారం ఉద యం చెన్నూరు గ్రామానికి చెం దిన మల్లి శ్రావణికి ఉన్నత చదు వుకు అవసరమైన రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనతో తెలుగు మహిళ నాయకురాలు మట్టం శ్రావణి అందచేశారు. గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మల్లి శ్రావణి కి ఎంసీపీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇటీవలే తండ్రిని కోల్పోయి చదువు ఆపేసే పరిస్థితి నెలకొనగా ఎమ్మెల్యేకు విషయం తెల్పి ఆదుకున్నట్లు తెలిపారు. ఫీజు 25వేలు రూపాయలును ఎమ్మెల్యే దాతృత్వంతో తెలుగు మహిళ నాయకురాలు మట్టం శ్రావణి రెడ్డి వారికి అందించారు. ఈసందర్భంగా విద్యార్థిని మల్లి శ్రావణికి ధన్యవా దాలు తెలియచేశారు.

## తిప్పగుంటపాళెం పిఎసిఎస్‌లో మహాజన సభ




చిల్లకూరు, మేజర్‌న్యూస్: తిప్ప గుంటపాలెం ప్రాధ మిక వ్యవసాయ పరపతి సంఘంలో మహాజన సభ నిర్వహించారు. బుధవారం ఉదయం సంఘ సీఈవో రామానాయుడు ఆధ్వర్యం లో నిర్వహించిన మహాజన సభ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. సంఘంలో సభ్యత్వం కలిగి గత రెండు సంవత్సరములుగా సంఘముతో ఎలాంటి లావాదేవీలు జరపని ఆధార్, ఫోన్ నెంబర్ లేని 340 మంది సభ్యులను తొలగించుటకు తీర్మానించారు. తొలగించిన సభ్యుల షేర్ ధనమును అనామతు ఖాతాలో ఉంచి వారు వచ్చిన మీదట వారి యొక్క షేర్ దినమును తిరిగి ఇచ్చేందుకు తీర్మానించారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా డివిజనల్ సహకార శాఖ అధికారి రవి రాజశేఖర్, అసిస్టెంట్ రిజిస్ట్రర్ విద్యాసాగర్ సంఘ పర్సని ఇంచార్జ్ ఇలియాజ్ సంఘ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు నాయకులు పగడాల శ్రీనివాసులు రెడ్డి రఘురాం రెడ్డి, ఇతర నాయకులు. రైతులు ఇతర సంఘాల నుంచి సిబ్బంది బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పంలో ఘనంగా మిథున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



కుప్పం, మేజర్‌న్యూస్: రాజం పేట పార్లమెంట్ సభ్యులు పెద్ది రెడ్డి మిథున్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కుప్పం మున్సి పాలిటీలోని వైఎస్‌ఆర్సిపి కార్యాల యంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ ఆధ్వర్యంలో మిథున్ రెడ్డికి కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్లు, మాజీ డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, కోఆప్షన్ మెంబర్, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్త, సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

శాంతిపురం, మేజర్‌న్యూస్: జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ శాంతిపురం మండల పరిధిలోని ఖాళీగా ఉన్న మినీ కార్యకర్త పోస్టులకు, ఆయా అంగన్వాడీలో ఆయా పోస్టుల నియామకమునకు జిల్లా కలెక్టర్ వారి ఆమోదం తెలిపి ఉన్నారు. తేదీ 12/09/2024 నుంచి దరఖాస్తు స్వీకరించవలెను ఆయా మండలంలోని అంగన్వాడి కేంద్ర గ్రామ, వార్డు పరిధిలోని పదవ తరగతి ఉత్తర్ణులైన వివాహిత మహిళలు రోస్టర్‌ను అనుసరించి దరఖాస్తు చేసుకోవలెను అన్నారు. శాంతిపురం మండలంలో మినీ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తకు మరియు అంగన్వాడీ సహాయకులుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఎంపీడీవో కార్యాలయ వెనుక భవనం నందు ఉన్న కార్యాలయములో అందుబాటులో ఉన్నాయి అన్ని వివరములు పూర్తి చేసిన దరఖాస్తులను ప్రాజెక్టు కార్యాలయ భవనము నందు సమర్పించవలెను అని అంగన్వాడీ సిడిపిఓ కల్పన తెలిపారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ పాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై బిజెపి లక్ష్యాన్ని చేరుకోవాలని గంగమ్మగుడి శక్తి కేంద్రం బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు బుధవారం గంగమ్మ ఆలయం వద్ద బిజెపి సభ్యత్వ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజెపి పాలన లో భాగస్వాములు కావాలంటే 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదు కోసం తమ ఇంటి నుంచి కూడా సెల్ ఫోన్ ద్వారా మిస్డ్ కాల్ ఇచ్చి ఉచిత నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. 82, 83, 84, 85, 86 బూతులలో సుమారు వెయ్యి మందికి పైగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకొని మోడీ పాలనకు మద్దతుగా నిలవాలన్నారు. సభ్యత్వ నమోదును వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి నమోదు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, దీపక్ యాదవ్, కట్టమంచి చంద్రబాబు యాదవ్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, కస్మా పద్మనాభం, కళ్యాణి, చంద్ర రాయల్ పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు

**- దళితుల పైన మొసలి కన్నీరు కారుస్తున్నాడు**
**- టిడిపి, జనసేన నాయకుల ఆగ్రహం**



ఐరాల, మేజర్‌న్యూస్: అధికారం పోయిన ఆక్రోశంలో జగన్మోహన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలకి పాల్పడుతున్నాడు. తాను తాను మళ్ళీ అధికారంలోకి వస్తానని, అధికారంలోకి వస్తే మిమ్మల్ని కూడా ఇదే జైల్లో పెడతానని పగటి కలలు కంటున్నాడు అని టిడిపి జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం జొన్న గురకల గ్రామంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో టిడిపి జనసేన నాయకులు మాట్లాడారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు రెడ్ బుక్ ను నమ్ముకున్నారని జగన్ విమర్శలు చేయటం అతని అమాయకత్వానికి మూరా?త్వానికి నిదర్శనమని అన్నారు. ఒకపక్క ప్రజలు వరదల్లో ఇబ్బంది పడుతుంటే వైసిపి పార్టీ పక్షాన కార్యకర్తలు ద్వారా సహాయ సహకారాలు అందించాల్సింది పోయి ప్రెస్ మీట్ లు పెట్టి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడు. బెదిరిస్తున్నాడు. వరదల్లో ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవడానికి మొత్తం ప్రభుత్వ యంత్రాంగం విజయవాడలో కేంద్రీకరించి యుద్ధ ప్రాతిపదికన వరద సహాయం కార్యక్రమంలో పాల్గొంటుంటే. ఎదుర్కోవటంలో రాత్రి పగలు కష్టపడి పనిచేస్తుంటే, ముఖ్య మంత్రి అంతటివాడు కనీసం వినాయక చవితి పండగకు ఇంటికి పోకుండా, కలెక్టర్ కార్యాలయంలో నిద్రపోయి ప్రజలకి సహాయ సహకారాలు అందించి పునరావాస చర్యలు తీసుకుంటుంటే, వైసీపీ కార్యకర్త ముాకలు కృష్ణ బ్యారేజ్ పైన తన పార్టీ కార్యకర్తలు ద్వారా దాడి చేయించి ,బ్యారేజ్ ని పగలగొట్టడానికి కుట్రలు పన్నుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం పైన దాడి చేసిన రౌడీ మూకల్ని అరెస్టు చేస్తే, దళిత నాయకులను వేధింపులు పాల్పడుతుందని, దళితులపైన మొసలి కన్నీరు కారుస్తున్నాడు జగన్. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల పైన నరమేధం సృష్టించినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. దళితులను చంపి డోర్ డెలివరీ ఇచ్చినప్పుడు దళితులపైన నీ ప్రేమ ఏమయిపోయింది ?డాక్టర్ సుధాకర్ ని పిచ్చివాడిగా ముద్రించి చంపించినప్పుడు దళితులపైన నీ ప్రేమ ఏమైపోయిందని సూటిగా ప్రశ్నిస్తున్నాం? ముఖ్యమంత్రి పదవిపోవ దంతో మతి భ్రమించి మాట్లాడుతున్నాడు. మాట్లాడితే తాను అధి కారంలోకి వస్తాననీ... అప్పుడు మీ అంతు చూస్తానని బెదిరింపు రాజ కీయాలకు పాల్పడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి బుడ్డ బెదిరింపులకు, ఉడత ఊపులకు ఇక్కడ ఎవరు భయపడేవారు లేరని ఉమ్మడి టిడిపి జనసేన నాయకులు హెచ్చరించారు. ఈరోజు మునిగింది విజయవాడ నగరం కాదు! వైసీపీ జగన్మోహన్ రెడ్డి కూడా మునిగారు. ఈ విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలి. ఈ యొక్క ప్రెస్మీట్లో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మధు యాదవ్ ,మండల జనసేన మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,జిల్లా క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు గిరిబాబు, జిల్లా పార్లమెంటు రైతు కార్యదర్శి బాబు నాయుడు, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వారం సంతలో సెల్ ఫోన్ల చోరీ



వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మండలంలోని చవట గుంట వారపు సంతలో సెల్ ఫోన్లు చోరీకి గురవుతున్నట్లు బాధి తులు తెలిపారు. వారపు సంత ప్రతి మంగళవారం జరుగుతుంది. సంతకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు వస్తువులు కొనుగోలు చేయడానికి అధిక సంఖ్యలో హాజరవుతారు. దీనిని అదునుగా తీసుకున్న దొంగలు పక్కా ప్రణాళి కతో సెల్ ఫోన్ లను చోరీ చేస్తున్నారని బాధితులు అంటున్నారు. ప్రతి మంగళవారం ఐదు నుంచి పది సెల్ ఫోన్లు దొంగతనానికి గురవుతు న్నట్లు చెప్పారు. మంగళవారం జరిగిన వారవసంతలో డిడిఓ వెంకటేష్ సెల్ ఫోన్ చోరీకి గురి కావడంతో వెదురు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తరచూ సెల్ ఫోన్లు చోరీకిగురవుతున్న విషయంపై పోలీసు అధికారులు దృష్టిని సారించి, నిఘా ఏర్పాట్లను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రెండు బైకులు ఢీ... ఒకరి మృతి ఇద్దరికి గాయాలు



తడ, మేజర్ న్యూస్: తడ నిప్పో ఫ్యాక్టరీ క్రాస్ రోడ్ వద్ద తడ ఏ పవన్ కళ్యాణ్ అలియాస్ (విష్ణు) నడిరోడ్డుపై బైకును ఆపడంతో సూళ్లూరుపేట నుండి చెన్నై వైపు వెళ్లే మరోవైపు ఢీకొట్టడంతో ఆగి ఉన్న బైకు పై వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు ఢీకొన్న బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలవడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై కే కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీఆర్ సెట్ కన్వీనర్‌గా ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఏపీఆర్ సెట్ 2023 -24 అడ్మిషన్ల కన్వీనర్‌గా ఎస్వీయూ ఓఆర్ఐ విభాగ ప్రొఫెసర్, పీసీ వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం పిసి వెంకటేశ్వర్లను కన్వీ నర్‌గా నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఏపీఆర్ సెట్ ప్రవేశ పరీక్షలు పూర్తయి ర్యాంకులు ప్రకటించారు. ఈ క్రమంలో అడ్మిషన్లు నిర్వహించాలి. ఆయన గతంలో ఏపీఆర్ సెట్ -2021 కో- కన్వీనర్ గా ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం సమావేశంలో 15న జరగాల్సిన తొలి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఈ నెల ఆఖరి లోపు తొలిదశ అడ్మిషన్లు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్టు ఏపీ ఆర్ సెట్ అడ్మిషన్ల కన్వీనర్ తెలిపారు.

## చవితి వేడుకల్లో నగర మేయర్

తిరుపతి, మేజర్‌న్యూస్: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి అధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. వినాయక చవితి ఐదవ రోజు నిమజ్జన కార్యక్రమంలో మేయర్ పాల్గొని వినాయక లడ్డును నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి పూజలు నిర్వహించి అనంతరం లడ్డును వేలం వెయ్యడం జరిగింది. ఊట గుంట వినాయక ట్రస్ట్ పవర్ యూత్ వారు వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. మేయర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఊటగుంట వాస్తవ్యులు ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించడం విశేషం అని తెలియజేశారు. 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మేయర్ ను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు కల్పన, శైలజ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళ బజార్లో అందుబాటులో అందరికీ

# తక్కువ ధరలకు నాణ్యమైన, మన్నికైన వస్తువులు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి పట్టణ పరిధిలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో డ్వాక్రా బజార్ ప్రారంభించి 15 రోజులు అయినప్పటికీ వినియోగదారులు మన్నిక నాణ్యత కలిగిన వస్తువులు అమ్ముతున్నారని వెళ్లి తమ కావాల్సిన వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. పిల్లలకు ఆడుకోవ డానికి ఆటవస్తులు వినోదం రంగ్రాటం తిరుగుబండా రాలు మహిళలకు అవసరమైన బ్యాంగిల్స్ తదితర



వస్తువులు అమ్ముతున్నారు. అలాగే చుడిదార్, శారీస్, మగవారికి అవసరమైన వస్త్రాలు కూడా ఇక్కడ దొరుకు తుంది. నెలరోజులపాటు నిర్వహించే డ్వాక్రా బజారులో అందరికి అందుబాటులో తక్కువ ధరలకు దొరకడం వల్ల పలువురు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. గద్వాల చీరలు మంగళగిరి, నారాయణపేట ప్రాంతాల్లో తయారయ్యే కాటన్ జెర్రీ తదితర వస్త్రాలను ఇక్కడ అమ్ముతున్నారు. గద్వాల చీరలు అయితే రూ.1000ల నుంచి రూ.50వేలు వరకు మంగళగిరి నారాయణపేట ప్రాంతాల సంబంధిం చిన డ్రెస్ మెటీరియల్ 1600 కు చీరలు 800 కు ఇక్కడ లభిస్తుంది. సారీస్ జెర్రీ సిల్వర్ గోల్డ్ రంగులలో ఆకర్షణీ యంగా వస్త్రాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి ఈ వస్త్రాలను జగన్ మధు వెంకటేష్ కస్టమర్లకు వస్త్రాలు గురించి వివరించి విక్రయిస్తున్నారు.





**బ్లాక్ కలంకారికి పెట్టిన పేరు పెడన...** నేటి సమాజంలో కలంకారి వస్త్రాలకు మంచి గిరాకీ ఉన్నాయి. అందులో మచిలీపట్నం పరిధిలోని పెడన ప్రాంతంలో తయారయ్యే కలంకారి వస్త్రాలకు మంచి గిరాకీ ఉంది. న్యాచురల్‌గా ఉండే రంగులతో వస్త్రాలపై వివిధ డిజైన్స్ వేయడం దేవుని బొమ్మలను న్యాచురల్ రంగతో డిజైన్ చేస్తున్నారు. కలంకారి కాటన్ సిల్వర్ డ్రస్సులపై ఈ రంగులు వేస్తుం టారు. డ్రెస్‌మెటీరియల్ రూ.750 నుంచి 1200 వరకు ఫైబ్రిక్ వస్త్రాలు మీటర్ 150 నుంచి 350 వరకు మహి ళలకు విద్యార్థులకు గృహ అలంకరణకు సంబంధించిన ఆకర్షణీయమైన ఆధునిక డిసనులతో కలంకారి వస్తువులు లభిస్తున్నాయి. కాకినాడకు సంబంధించిన డ్వాక్రా గ్రూపు ల ద్వారా తయారయ్యే అమృత పచ్చడిలను ఇక్కడ అంద రికీ అందుబాటులో విక్రయిస్తున్నారు. ఈ డ్వాక్రా బజారు ఈనెల 22 వరకు అందరికీ అందుబాటులో ఉంటుందని రాష్ట్రం డ్వాక్రా మహిళ నాయకురాలు దేవకీ దేవి మేనేజర్ మహేష్ వివరించారు. తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు డ్వాక్రా బజారుకు ఒకసారి సందర్శించి తమ కావాల్సిన వాటిని కొనుగోలు చేయగలరని ఆయన కోరారు.

# శ్రీవారి దర్శించుకున్న కర్నాటక గవర్నర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని కర్నాటక గవర్నర్ తావర్చంద్ గెహ్లాట్ దర్శించుకున్నారు. బుధ వారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కు లు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందిం చగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు.



## వరద బాధితులకు రూ.లక్ష డీడీని కలెక్టర్‌కు అందజేత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇటీవల రాష్ట్రంలో సంభవించిన అధిక వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులకు వ్యవసాయ శాఖ తిరుపతి జిల్లా సిబ్బంది తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు స్థానిక కలెక్టరేట్ నందు అక్షరాల ఒక లక్ష రూపాయల డీడీని బుధవారం సాయంత్రం అందజేయడం జరిగింది.



# వరద బాధితులకు రూ.20వేలు శంకర్‌రెడ్డి విరాళం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** వరద బాధితుల సహాయార్థం రూ.20వేలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు బుధవారం విరాళా సొమ్మును డిమాండ్ డ్రాఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు చేతుల మీదుగా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు మహిళా పోలీస్ స్టేషన్ హెడ్ కాని స్టేబుల్, జిల్లా పోలీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, స్టేట్ పోలీస్ అసోసియేషన్ గౌరవ సలహాదారుడు జి.శంకర్ రెడ్డి అందజేశారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం విజయవాడలో నెలకొని ఉన్న ఆపత్కర సమయంలో అక్కడి ప్రజలకు సహాయం చేయాలని మంచి ఉద్దేశంతో ముందుకు వచ్చి తన వంతు బాధ్యతగా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20 వేల ను విరాళంగా అందజేయడం చాలా



అభినందనీయమన్నారు. హెడ్‌కానిస్టేబుల్ శంకర్ రెడ్డి గతంలో కూడా 2016లో వరదలప్పుడు రూ.10వేలు, అంతకుముందు రెండుసార్లు అప్పటి ఎస్పీల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి వరద బాధితుల సహాయార్థం అందజేసి తన గొప్ప మనసును చాటు కున్నారు. అలాగే కరోనా టైంలో విధులు నిర్వహిస్తున్న పోలీసుల అన్నదానం కోసం 30 వేల రూపాయలు వితరణగా అందజేశారన్నారు. ప్రకృతి విలయ తాండవం చేసినప్పుడు తన వంతు సహాయంగా బాధితులకు విరాళాలు అందజేస్తున్న శంకర్ రెడ్డిని జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జె. వెంకట్రావు, తిరుపతి పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, పలువురు అధికారులు అభినందించారు.

# చిన్నశేష వాహనంపై గణనాథుని దర్శనం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 7వతేది శనివారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవరోజు బుధవారం రాత్రి బంగారు పెద్దశేష వాహనం పై శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారు వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈమేరకు ఆలయ ఉత్సవ ఉభయదార్లు అయిన కాణిపాకం, కాకర్లవారిపల్లి, వడ్రాంపల్లి, మిట్టఇండ్లు, కోత్తపల్లి, అడపగుండ్లపల్లి, బొమ్మసముద్రం, తిరువణంపల్లి, చిగరపల్లి, అగరంపల్లి, తిమ్మోజీపల్లి వంటి గ్రామాలకు చెందిన కమ్మ వంశస్థులు ఉదయం స్వామి వారి మూల విరాట్‌కు అభిషేకం, ఉత్సవ మూర్తులకు ప్రధాన అర్చకులు యన్.సోమశేఖర్, ఉప ప్రధాన అర్చకులు కె.ధర్మే శ్వర్ గురుకుల్, అర్చకులు, వేదపండితులు, క్షీరాభి షేకం నిర్వ హించారు. తరువాత రంగు రంగుల విద్యుత్ దీపాలతో వివిధ రకాల విదేశ పరిమిళ పుష్పాలతో సర్వాంగా సుంద



రంగా అలంకరించారు. అనంతరం పగలు చిన్న శేష వాహసనంపై ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామా పుర వీధులు గుండా మంగళ వాయిద్యాలుకోలాటాలు, విచిత్ర వేషాలు, కేరళ డ్రమ్స్ నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే ఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు ఎన్.సోమశేఖర్, ఉపప్రధాన అర్చకులు కె ధర్మేశ్వర్ గురుకుల్, రాఘవేంద్ర స్వామి, గణేష్ స్వామి ఆధ్వర్యంలో రాత్రి ఆలయంలోని అనివేటి మండ పంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యగశాలలో సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను వివిధ రకాల పరిమిళ పుష్పాలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అంకరించన మూషిక వాహనంపై ఉంచి వేద పండితుల మంత్రఘోషనడుమా కాణిపాకం పుర వీధుల గుండా మంగలవాయిద్యాలు నడుమా బాణసంచాలు పేలుస్తూ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఆలయ ఎఈవోలు విద్య సాగర్ రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి,సూపర్ డెంట్లు కోదండపాణి, రంగస్వామిలతో పాటు అర్చకులు, వేదపండితులు, ఆలయ ఉభయదార్లు, వివిధ సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
| --- | --- |

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## మిథున్ రెడ్డి నాయకత్వం బలోపేతంకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఘనంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం, కుప్పం మున్సిపాలిటీ పరిదిలో ఉన్న శ్రీ కదిరి నరసింహా స్వామి దేవాలయం వద్ద కుప్పం నియోజకవర్గం మిథున్ రెడ్డి యువసేన నాయకుల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పేరున అర్చన తదనంతరం పెద్ద ఎత్తున కేకు కట్ చేసి , తరువాత అన్నదానం చేశారు. తరువాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు బ్రెడ్ మరియు పండ్లును పంచారు. అధిక సంఖ్యలో మిథున్ రెడ్డి అభిమానులు పాల్గొనడంతో కార్యక్రమం నిర్వహించిన మిథున్ రెడ్డి యువసేన నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మిథున్ రెడ్డి నాయకత్వం బలోపేతం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, కార్యకర్తలకు మిథున్ రెడ్డి ఇస్తున్న భరోసా ప్రతి ఒక్క కార్యకర్తకు తెలియజేయాలని వక్తలు తెలిపారు.

## దివ్యాంగునికి వీల్ చైర్ పంపిణీ



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండలంలోని కార్వేటి నగరం పంచాయతీ ఐటిఐ కాలనీ తాజుద్దీన్‌కు జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని పరామర్శించి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం పక్షవాతంనడవలేని పరిస్థితి 4000 పింఛను 15000 పింఛన్‌కి అర్హత ఉండి పెళ్ళై ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, దయనీయమైన పరిస్థితిలో ఉన్న కుటుంబం మండలం, ఆర్కే విబిపేట గ్రామపంచాయతీ, కలికిరి ఇండ్లు. చంద్రారెడ్డి 8 సంవత్సరాల క్రితం పక్షవాతం, నడవలేని పరిస్థితి, కంటి చూపు సరిగా లేదుప్రస్తుతం పెంచిన 4000, 15000 పింఛన్ కి అర్హత ఉంది. పెళ్ళైన ఇద్దరు కుమార్తెలుతాజుద్దీన్‌ని, చంద్రారెడ్డిని పరామర్శించి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందించిన. జనసేన పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న. జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు విజయ్, మండల ఉపాధ్యక్షురాలు సెల్వి, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు ఉదయ్, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యువజన కార్యదర్శి లోకేష్, మండల ప్రధాన కార్యదర్శి దేవేంద్ర, వినోద్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, కార్వేటినగరం మండల ప్రధాన కార్యదర్శి నరేష్, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహేంద్ర, మండల కార్యదర్శి మురళి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు లోకనాథన్ రెడ్డి, ప్రభాస్, జస్వంత్, టిడిపి సీనియర్ నాయకులు సోమిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్యను అందించాలి : డీసీఓ పద్మజ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు లక్ష్యం చేరేలా గుణాత్మక విద్యను అందించాలని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయాధికారి టి.పద్మజ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆమె స్థానిక కాసాగార్డెన్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వంటశాలను, తరగతి గదులను, రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పనితీరును ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను వెలికి తీసే ప్రయత్నం చేసి సంతృప్తిని వ్యక్తపరిచారు. తదనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులతో సమావేశమై ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా 9, 10, ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేలా చొరవ చూపాలని సూచించారు.

## కాళహస్తీశ్వరుడు సేవలో కేంద్రమంత్రి సురేష్ గోపి దంపతులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల సేవలో కేంద్రమంత్రి సురేష్ గోపి బుధవారం స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు. వారికి దేవస్థానం అధికారులు ఎన్డీఏ నాయకులు స్వామి దర్శనం చేయించారు.

# పెట్టుబడి సాయమేది చంద్రబాబు - రైతు సంఘం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయింది. మరి రైంతాగానికి ఇసానన్న రూ. 20 వేలు పెట్టుబడి సాయమేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత ప్రశ్నించారు. రైంతాంగం సమస్యలు, గత ఎన్నికల హామీల అమలుపై స్థానిక ఎన్డీకే నగర్ సచివాలయం వద్ద రైతు సంఘం నాయకులు బుధవారం నిరసన తెలియజేశారు. అనంతరం హేమలత మాట్లాడుతూ గత ఎన్నికల్లో రైతులు, కౌలు రైతుల మద్దతుతో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అయితే రైతులకు అండగా ఇస్తానన్న పెట్టుబడి సాయాన్ని ఇంతవరకు విడుదల చేయలేదని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకం కార్యచరణ కూడా ఇప్పటివరకు ప్రకటించకపోవడం బాధాకరమని ఆవేదన చేశారు. చంద్రబాబు పెట్టుబడి సాయాన్ని విడుదల చేసి ఉంటే రైతులు, కౌలు రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. అంతేకాకుండా 2023 ఖరీఫ్, రబీ సీజన్ లలో కరువు, తుఫాన్ లతో నష్టపోయిన పంటలకు బీమా పరిహారం ఇవ్వాలనీ, సమగ్ర ఉచిత పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల వరకు రైతుల రుణాలు రద్దు చేయాలనీ, వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టే జీఓ 22 రద్దు చేయాలని కోరారు. భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, అన్ని రకాల రైతు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గూడూరు పరిధిలో మల్రిపల్లి మడుగు ప్రాజెక్టు, శ్రీకాళహస్తి పరిధిలో సోమశీల స్వర్ణముఖి ప్రాజెక్టు, పూర్తిచేసి శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజక వర్గాల ప్రజలకు తాగు, సాగునీరు అందిచాలని సూచించారు. పిచ్చాటూరులోని అరణియార్ ప్రాజెక్టు మరమత్తులకు జైకా నిధులను కేటాయించి సత్వరం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కెవిబిపురం మండలంలో ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులకు సాగునీరు అందించాలనీ, తలకోన నీటిని వృథా కాకుండా సమీప చెరువులకు మళ్లించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. పాడి రైతులకు శ్రేయస్కరంగా ఉండే గొర్రెలు, మేకలు, పశువుల షెడ్లను పార్టీలకతీతంగా నిర్మించే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ, దాన్యం ఆరబెట్టుకోవడానికి ప్రతి పంచాయితీలో కల్లాలు, నిల్వ చేసుకోవడానికి గోదాములు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నా కుమారుడికి ప్రాణభక్షపెట్టండి!

**- దాతలకు తల్లిదండ్రుల వేడుకోలు**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** బోన్ మ్యారో క్యాన్సర్‌తో మరణంతో పోరాడుతున్న తన కుమారుడు కౌశిక్‌కు ప్రాణభిక్ష పెట్టి కాపాడాలని తిరుపతికి చెందిన సరస్వతి-శ్రీనివాస్ దంపతులు దాతలను వేడుకున్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ స్థానిక ఎమరల్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తమ కుమా రుడు కౌశిక్ గత కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడని తెలిపారు. ఇప్పటి వరకు తమ దగ్గరతో పాటు ఆస్తులు అన్ని ఐదు లక్షల వరకు వైద్యం కోసం ఖర్చు చేశా మన్నారు. బిడ్డ వైద్యం కోసం హైదరాబాద్, చెన్నైలోని కార్పొరేట్ ఆసుపత్రులలో చూపించగా.. అక్కడి వైద్యులు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని చెప్పడం జరిగింది. దీనికోసం రూ.60 లక్షల వరకు ఖర్చు అవు తుంది. ఇందులో ఒక్క ఇంజక్షన్ కు మూడు లక్షలు అవుతుందని,ఆ విధంగా 12 ఇంజక్షన్లు చేయాలని వైద్యులు చెప్పడం జరిగింది అని వారు వివరించారు. తమ కుమారుడు చిన్నప్పటి నుంచి చిత్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని అని, ఈనెల 27న విడుదలయ్యే "దేవర" చిత్రం తాను చూడాలని.. అంతవరకైనా తన ప్రాణాలు కాపాడమని తమ బిడ్డ తమను వేడుకున్నాడని కన్నీటిపర్యంతమయ్యారు. తమ సమస్యను అర్థం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ, హీరో జూనియర్ ఎన్టీఆర్ తమ బిడ్డ ప్రాణాలు కాపాడటానికి సహాయం చేయాలని వారి చేతులెత్తి వేడుకున్నారు. ఎవరైనా మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయదలిస్తే.. యూనియన్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 103310100044506, ఐఎఫ్ఎస్ఐ కోడ్ యుబిఐఎన్0801313,కేటీ రోడ్ బ్రాంచ్ కు పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు 9676330518/9490 829381 నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు ఉచిత కంటి అద్దాల పంపిణీ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** గురువారం ఉదయం 10.00 గంటలకు శాంతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్టు ఎంపీడీవో కుమార్ తెలిపారు. గత నెల ఆగస్టు 24 వ తారీకున శాంతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నందు 575 మందికి వివిధ రకాలైన కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 338 మందికి కంటి అద్దాలను వైద్యులు సూచించారు. నేడు వారికి చిత్తూరు జిల్లా కలెక్టరు, కుప్పం కడ పథక సంచాలకులు, మరియు స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ జరుగుతుంది అని కనుక సంబంధిత మెడికల్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు ఈ విషయమును లబ్దిదారులకు తెలియజేసి ఉదయం 9.00 గంటలకు అందరూ హాజరు అయ్యేటట్టు చూడవలసినదిగా తెలియజేశారు.

## పీజీ సెట్ సర్టిఫికెట్ల పరిశీలన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వివిధ విశ్వవిద్యాలయాల్లో పి.జి.కోర్స్ కు ఏ.పి.పి.జి.సెట్ - 2024లో ర్యాంకులు సాధించి ఎస్వీయూలో దశ-1 పి.జి. సెట్ లో సీటు పొందిన విద్యార్థులకు నేడు ఎస్వియూ లోని డైరెక్టరేట్ అడ్మిషన్స్ కార్యాలయానికి రావాలని విశ్వవిద్యాలయ డిఓఏ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులు సర్టిఫికేట్లను పరిశీలించి, అదే రోజు ఫీజు చెల్లించుకుంటారని తెలిపారు. ఎస్వీయూలో పిజి సెట్లో సీట్లు పొందిన విద్యార్థులందరూ గురువారం స్టేట్ బ్యాంక్ మిద్దెపైన ఉన్న డైరెక్టరేట్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్లతో రిపోర్ట్ చేయాలని వారు కోరారు.

## విజయవాడ వరద ప్రభావిత ప్రాంతంలో ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ 64 వ డివిజన్ లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలను, ఇళ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తూ సహాయక చర్యలలో పాల్గొన్నారు.



## పీసీసీ జిల్లా అధ్యక్షులుగా పోటుగారి భాస్కర్

- డిక్లరేషన్ ఫారం అందజేసిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పోటుగారి భాస్కర్ బుధవారం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా డిక్లరేషన్ పత్రాన్ని పొందారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయనున్నట్లు షర్మిలారెడ్డికి డిసిసి అధ్యక్షుడు భాస్కర్ వివరించినట్లు తెలిపారు.

## జీవో 85 కు వ్యతిరేకంగా ప్రభుత్వ వైద్యుల ఆందోళన

**శాంతిపురం, మేజర్ న్యూస్:** జీవో 85కు వ్యతిరేకంగా ప్రాథమిక వైద్య కేంద్రంలో ఉన్న వైద్యులు నిరసన తెలియజేశారు. వైద్యులు బుధవారం నల్ల రిబ్బన్లను ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించారు. ఈ జీవో ద్వారా తమ మూడేళ్ల సర్వీసు అర్థంలేకుండా పోతుందని, దీంతో తమ ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోయా రు. గత రెండు నెలలుగా జీవో 85 రద్దు చేయమని అధికారులకు, శాసనసభ్యులకు అర్జీ లు సమర్పించినా ఇప్పటివరకు ఎటువంటి సమాధానం రాలేదని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పోషణ మాస ఉత్సవాలు

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో, జాతీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా. .. పలమనేరు పట్టణంలో గల, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల నందు మరియు మండిపేట కోటూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు, కిషోర్ బాలికలకు, రక్తహీనత నివారణ, పరిశుభ్రత మరియు పౌష్టికార ఆవశ్యకత, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు వాటి గురించిన చట్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి ఐసిడిఎస్ సిడిపిఓ, ఇందిరా ప్రియదర్శిని అవగాహన కల్పించారు.ఆరోగ్యం, చేతుల పరిశుభ్రత, నులిపురుగు నివారణ గురించి, దానికి వాడాల్సిన ఆల్బెండజోల్ మాత్రల గురించి, ఐరన్ టాబ్లెట్స్ ఆవశ్యకత గురించి, మెడికల్ ఆఫీసర్ నిరంజన్ వివరించారు.ఈ కార్యక్రమంలో, సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని, ఎంఈఓ.2 బాలసుందరం, మెడికల్ ఆఫీసర్ నిరంజన్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లత, ఐసిడిఎస్ సూపర్వైజర్ ద్రాక్షయిని, నజ్మ, ఎం పి హెచ్ ఓ జయశంకర్, మెప్మా ప్రతినిధి బాబా, హెల్త్ సూపర్వైజర్ ఉషాకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు,ఏఎన్ఎంలు, ఎం.ఎస్.కె, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దాదేపల్లి లో మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి మేజర్న్యూస్:** మండలం దుర్గసముద్రం గ్రామపంచాయతీ దాదేపల్లి లో రాజంపేట పార్లమెంట్ సభ్యులు, వైకాపా ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి 47 వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,భారీ కేకు కట్ చేశారు. మిథున్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాలీ, ముజీబ్, సమీ, అబ్దుల్లా, హుస్సేన్, సలీంఖాన్, రెడ్డిఖాన్, ఆసర్ ఖాన్, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## వేలం పాటలో లడ్డూను రెండు లక్షలకు దక్కించుకున్న ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక బజారు వీధి నందు బంగారు వ్యాపారస్తులు ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఇందులో భాగంగా స్వామి వారికి ప్రసాదంగా సమర్పించిన భారీ లడ్డును వేలం పాట పాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రెండు లక్షలకు వేలం పాటలో లడ్డూను రెండు లక్షలకు దక్కించుకున్న చిత్తూరు ఎమ్మెల్యే ఆ లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకూరి వసంత్ కుమార్ ఇతర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సెమికాన్-2024తో మంచి అవకాశాలు : విసి ఆచార్య అప్పారావు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సెమికాన్-2024 తో కేంద్ర ప్రభుత్వం మంచి ఉన్నతమైన అవకాశాన్ని కల్పించేందుకు అవకాశం ఏర్పడిందని విసి ఆచార్య అప్పారావు పేర్కొన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సెమికాన్-2024 జాతీయ ఆవిష్కరణలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పాల్గొంది. ఈ మహత్తర కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో నిర్వహించారు. ఇందులో ఎస్వీయూ విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు, ప్రిన్సిపాల్ ఆచార్య తులసి రామకృష్ణారెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. దామోదరరెడ్డి. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ), మెకానికల్ ఇంజినీరింగ్, ఫిజిక్స్ తదితర విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. సెమికాన్-2024 ప్రారంభంతో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వేగంగా అభివృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ పరిశ్రమలో తన విద్యార్థులకు కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవకాశం లభిస్తుందని,విశ్వవిద్యాలయం అత్యాధునిక పరిశోధనలను పెంపొందించడానికి , పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి ఉపకరిస్తుందని, ఈ చొరవ విద్యార్థులకు సెమీకండక్టర్ రంగంలో సహకారాలు, ఇంటర్న్షిప్లు, ఉద్యోగ అవకాశాలను అన్వేషించడానికి తలుపులు తెరుస్తుందని అన్నారు.



## ఘనంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తిలో వైయస్సార్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా మాజీ వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ బాషా ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీకాళహస్తి దగ్గర్లో ఉన్న బీడీ కాలనీ పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. రామచంద్రపురం లో పేద మహిళలకు చీరలు పంపిణీ అన్నదాన కార్యక్రమం. శ్రీకాళహస్తి ఎస్టీ కాలనీలో ఉంటున్న పేద మహిళలకు చీరలు అన్నదాన కార్యక్రమం కన్నుల పండగ వైభవంగా జరిగింది. చిన్నపిల్లలకు బిస్కెట్లు. చాక్లెట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, షేక్ ఇస్మాయిల్ లాలు షేక్ షాహీ, జమీర్. మహబూబ్ భాష,మిర్జావలి, రాజా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

